ప్రభాత
తెలుగు దినపత్రిక

# జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం


jayabherinews

JAYABHERIDAILY.COM

31-07-2024
బుధవారం
మల్కాజిగిరి

సంపుటి : 01 | సంచిక : 332 | పేజీలు : 8 | వెల : 4

JB జయభేరి


## ఇది మా చిత్తశుద్ధి

# మా నిబద్ధత

**తెలంగాణ రైతులకు రేవంత్ సర్కార్ తీపి కబురు చెప్పింది. అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి రెండో విడత రైతు రుణ మాఫీ నిధులు విడుదల చేశారు. ఇప్పటికే రూ. లక్ష ఉన్నవారికి రుణమాఫీ పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 6,40,223 మందికి రూ.6190.01 కోట్లు నిధులు విడుదల చేశారు. మూడో విడత కింద 17, 75, 235 మంది రైతులకు రూ.12,224.98 కోట్లు విడుదల చేశారు. రాజకీయ ప్రయోజనం కాదు... రైతు ప్రయోజనం ముఖ్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.**

**జయభేరి, హైదరాబాద్, జూలై 30:**

రైతు సంతోషంగా ఉండాలని 6మే 2022న వరంగల్ రైతు డిక్లరేషన్ ప్రకటించామని.. గత ప్రభుత్వం 60నెలలు నాలుగు విడతల్లో రూ.లక్ష రుణమాఫీ కూడా పూర్తిచేయలేకపోయారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం రూ.25వేల కోట్లు కూడా రుణమాఫీ చేయలేకపోయిందన్నారు. అప్పుల్లో కూరుకుపోయిన తెలంగాణ ప్రభుత్వం ఎలా రుణమాఫీ చేస్తుందని కొందరు మాట్లాడారని.. ఎట్టి పరిస్థితుల్లో రుణమాఫీ చేయాల్సిందేనని ప్రణాళికలు రచించాం.. నిధులు సేకరించామని తెలిపారు నిధుల సమీకరణ చేసి ఇవాళ రెండో విడతలో రూ.6,198కోట్లు ఆరున్నర లక్షల మందికి మేలు జరిగేలా చేస్తున్నామని.. ఇది మా చిత్తశుద్ధి, ఇది మా నిబద్ధత అని ప్రకటించారు.నెహ్రూ ఆనాడు హరిత విప్లవం తీసుకు వచ్చారని.. జై జవాన్, జై కిసాన్ నినాదంతో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్లిందని రేవంత్ తెలిపారు. పేద రైతులకు తక్కువ వడ్డీకి రుణాలు అందించేందుకు ఇందిరమ్మ బ్యాంకుల జాతీయకరణ చేశారని.. సోనియమ్మ నేతృత్వంలో

...మిగతాది 2 లో

## రంగారెడ్డి ఎంఈఓ డీఈవో

# మీరేం చేస్తున్నారు!?

### పిల్లి పాలు తాగుతూ ఎవరూ చూడట్లేదు అనుకోవడం విడ్డూరం..

- అడ్డగోలుగా ప్రవేటు పాఠశాలలు నడిపే దందాకు వత్తాసు పలకడమేనా!?
- స్టేట్ సిలబస్ అడ్మిషన్స్ తో సీబీఎస్సీ అడ్మిషన్ల ఫీజులు వసూళ్ల?
- రాష్ట్ర ప్రభుత్వం ఏడవ తరగతి వరకే అనుమతిని ఇచ్చేస్తే ఎలాంటి అనుమతులు లేకుండా పదవ తరగతి అడ్మిషన్లకు ద్వారాలు తెరుస్తారా?
- భయం భక్తి గౌరవం బాధ్యత లేని లక్ష్య స్కూల్ యొక్క ఆంతర్యం ఏమిటి?
- మీడియా కథనాలతో విద్యార్థులు వాళ్ళ తల్లిదండ్రులు అయోమయంలో పడుతున్న పట్టించుకునే నాధుడే లేడు?
- ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా విధానాలపై ఎన్నో ఆశలు పెట్టుకొని డబ్బులు ఖర్చు పెట్టి నడిపిస్తుంటే ప్రైవేటు పాఠశాలలు పట్టించుకోరా?
- రంగారెడ్డి జిల్లాలో హయత్ నగర్ లో గల లక్ష్య స్కూల్ విద్య పేరుతో లక్షల రూపాయల వసూళ్ల దందా?




...మిగతాది 2 లో

సి బి ఎస్ సి సిలబస్ అంటూ కోట్ల రూపాయలు వసూలు చేస్తున్న రంగారెడ్డి జిల్లాలో విద్యా మొద్దు నిద్రపోతున్నారా? రంగారెడ్డి జిల్లాలో సామానగర్ శారద నగర్ లోని ఓ ప్రైవేటు పాఠశాల అవినీతి బాగోతం ఇది. సామా నగర్ శారద నగర్ లో గల లక్ష్య స్కూలు కాసులు దండుకునే విధంగానే ఎలాంటి అనుమతులు లేకుండా ఉన్నాయని చెబుతూ తెలంగాణ రాష్ట్రంలో తామే మొదటగా స్కూలును ఏర్పాటు చేశాము అని చెబుతున్న రీతిగా ఎలాంటి ప్రభుత్వం అనుమతులు లేకుండా బోధన అనుమతులు లేకుండా ఏకంగా 2024, 2025 సంవత్సరానికి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తోంది. ప్రైవేటు పాఠశాలల పనితీరుపై రంగారెడ్డి జిల్లాలో ప్రకంపనలు లేపుతున్న లక్ష్య స్కూల్ పై జయభేరి కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ ప్రత్యేక కథనం..



# అప్పులపై వాడీవేడి చర్చ

## బీఆర్ఎస్ పై భట్టి మండిపాటు

**జయభేరి, హైదరాబాద్, జూలై 30:**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడి వేడిగా సాగుతున్నాయి. ప్రభుత్వ విధానాలపై ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తుండగా, అంతే స్థాయిలో అధికార పార్టీ కూడా ప్రతి స్పందిస్తోంది. ఆరోపణలు ప్రత్యారోపణలతో సభ వాడి వేడిగా సాగుతోంది. ఈ క్రమంలోనే సోమవారం నిర్వహించిన శాసనసభ సమావేశాలు ఆసక్తికరంగా సాగాయి. ఉదయం 10 గంటలకు మొదలైన శాసనసభ అర్ధరాత్రి 1.30 గంటల వరకు కొనసాగింది. బడ్జెట్ పద్దులపై అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన చర్చలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న కీలక నిర్ణయాలపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అడ్డగోలు వ్యవహారాలపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యంగా అదనపు విద్యుత్ ఉత్పత్తి, బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులపై భట్టి

...మిగతాది 2 లో

# నీట్ కౌన్సెలింగ్ షెడ్యూల్



...మిగతాది 2 లో

**జయభేరి, న్యూఢిల్లీ, జూలై 30:**

శంలో మెడికల్ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన నీట్ యూజీ కౌన్సెలింగ్‌కు రంగం సిద్ధమైంది. కౌన్సెలింగ్ కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆగస్టు మొదటివారంలో ప్రారంభంకానుంది. ఈ మేరకు నేషనల్ మెడికల్ కమిషన్(NMC) ఆధ్వర్యంలోని మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ (MCC) జులై 29న ఒక ప్రకటనలో తెలిపింది. తాజా సమాచారం కోసం ఎంసీసీ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించింది. ఆలిండియా కోటా 15 శాతం సీట్లతోపాటు సెంట్రల్ యూనివర్సిటీలు, ఎయిమ్స్, జిప్‌మెర్‌లోని ఎంబీబీఎస్ సీట్ల భర్తీ ప్రక్రియను ఎంసీసీ నిర్వహించనుంది. దేశవ్యాప్తంగా 710 వైద్య కళాశాలల్లోని సుమారు 1.10 లక్షల ఎంబీబీఎస్ సీట్ల ప్రవేశాల కోసం కౌన్సెలింగ్ చేపట్టనున్నట్టు చెప్పారు. అలాగే 21,000 బీడీఎస్ సీట్లతోపాటు ఆయుష్, నర్సింగ్ సీట్లను భర్తీచేయనున్నారు. పేపర్ లీక్ నేపథ్యంలో ఈ సారి నీట్ యూజీ పరీక్ష

# గుడుంబా పోయె.. గంజాయి వచ్చే



**జయభేరి, హైదరాబాద్, జూలై 30:**

ధూల్‌పేట్.. ఒకప్పుడు హైదరాబాద్ ఓల్డ్‌సిటీలో గుడుంబా తయారీకి కేరాఫ్ అడ్రస్. కానీ.. ప్రభుత్వాలు, ఎక్సైజ్ శాఖల సమన్వయంతో రూపొందించిన వ్యూహాలకు గుడుంబా తయారీ సమూలంగా తుడిచిపెట్టుకుపోయింది. అయితే.. గుడుంబాకు గుడ్ బై చెప్పిన కుటుంబాలు.. ఇప్పుడు గంజాయి వైపు దృష్టిపెట్టడం పోలీసులను కలవరపెడుతోంది. దాంతో.. ఒకప్పుడు ఆపరేషన్ గుడుంబా చేపట్టి విముక్తి కలిగించిన ఎక్సైజ్ శాఖ.. ఇప్పుడు ఆపరేషన్ గంజాయితో ఉక్కుపాదంమోపుతోంది. ప్రస్తుతం ధూల్‌పేట్లోనే కాదు.. హైదరాబాద్ సిటీ వ్యాప్తంగా, శివారు ప్రాంతాల్లోనూ గంజాయి దందా జోరుగా కొనసాగుతోంది. అయితే.. గంజాయి, డ్రగ్స్ విషయంలో ఉక్కు పాదం మోపాలని అధికారులకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో పోలీసులు ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌గా కమలాసన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత దాడులు మరింత వేగవంతం చేశారు. ఈ క్రమంలో.. సిటీలో ఎక్కడ గంజాయి దొరికినా దాని మూలాలన్నీ ధూల్‌పేట్‌లో బయటపడుతుండడంతో ప్రత్యేక దృష్టి సారించారు పోలీసులు. ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖల ఆధ్వర్యంలో ఆపరేషన్

...మిగతాది 2 లో



2 లో

# ఒకే రోజు రెండు అత్యాచార ఘటనలు

**వనస్థలిపురంలో సాఫ్ట్వేర్ ఇంజనీర్ పై గ్యాంగ్ రేప్**

**కదులుతున్న ట్రావెల్స్ బస్సులో మహిళపై డ్రైవర్ అత్యాచారం..**

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఇది మా చిత్తశుద్ధి.. మా నిబద్ధత

ఆనాడు ఆహార భద్రత చట్టం తీసుకువచ్చారని తెలిపారు. ఆనాడు రూ.72వేల కోట్లు రుణాలు మాఫీ చేసి దేశంలో రైతులను ఆదుకుంది కాంగ్రెస్ అని గుర్తు చేశారు. అప్పుడు .. ఇప్పుడు ఎప్పుడూ కాంగ్రెస్ రైతు పక్షపాతేనన్నారు. నెల తిరిగేలోగా 1.5లక్షల వరకు రైతు రుణమాఫీ చేసి మా చిత్తశుద్ధి నిరూపించుకున్నామని.. అగస్టులోగా రూ.2లక్షల రుణమాఫీ పూర్తి చేసి రైతులను రుణ విముక్తులను చేస్తామన్నారు. జూలై, ఆగస్టు నెలలు చరిత్రలో లిఖించదగ్గ నెలలు. దేశ చరిత్రలోనే తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ రికార్డు సృష్టించిందన్నారు. స్వతంత్ర భారతంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రం కూడా ఇంత పెద్దమొత్తంలో రైతు రుణమాఫీ చేయలేదని.. గత బీఆరెస్ ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ ఆరునెలల్లో ఆర్థిక మంత్రి రూ.43 వేల కోట్లు వడ్డీ చెల్లించారని ఆరోపించారు. 12 రోజుల్లోనే రుణమాఫీకి 12వేల కోట్లు సేకరించిన ఆర్థిక మంత్రి, వారి సిబ్బందిని అభినందిస్తున్నానన్నారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున రైతు రుణమాఫీ నిధులు విడుదల చేసేందుకు అసెంబ్లీలోనే ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. రైతులు, పంట పొలాలు, పంటలకు సంబంధించిన అంశాలతో ఆకర్షణీయంగా ఏర్పాటు చేసిన సభా వేదికపై నుంచి కార్యక్రమం పూర్తి చేశారు.

## నీట్ కౌన్సెలింగ్ షెడ్యూల్

వివాదాస్పదంగా మారిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గత శుక్రవారం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తుది ఫలితాలను ప్రకటించింది. తాజాగా కౌన్సెలింగ్ షెడ్యూలును ప్రకటించింది.

నీట్ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులు ఆలిండియా కోటా సీట్ల భర్తీకి తొలిదశ కౌన్సెలింగ్ కోసం ఆగస్టు 14 నుంచి 21 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. ఆగస్టు 23న సీట్ల ఎంపిక ఫలితాలను వెల్లడిస్తారు. సీట్లు పొందిన విద్యార్థులు ఆగస్టు 24 నుంచి 29లోపు సంబంధిత కళాశాలల్లో చేరాల్సి ఉంటుంది.

రెండోదశ సీట్ల భర్తీకి సెప్టెంబరు 5న రిజిస్ట్రేషన్ ప్రారంభం కానుంది. సెప్టెంబరు 13న సీట్లకు ఎంపికైన వారి ఫలితాలను వెల్లడిస్తారు. సీట్లు పొందినవారు సెప్టెంబరు 14 నుంచి 20లోపు కళాశాలల్లో చేరాల్సి ఉంటుంది.

మూడో రౌండ్ కౌన్సెలింగ్‌కు రిజిస్ట్రేషన్ ప్రక్రియ అక్టోబరు 16 నుంచి 20 వరకు కొనసాగనుంది. అక్టోబరు 23న సీట్ల కేటాయింపు ఉంటుంది. సీట్లు పొందిన వారు అక్టోబరు 24 నుంచి 30లోపు సంబంధిత కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది.

అర్హులెవరు..?

నీట్ యూజీ 2024 ప్రవేశ పరీక్షలో 50 శాతం మార్కులు పొందిన అభ్యర్థులు కౌన్సెలింగ్‌కు హాజరవడానికి అర్హులు. అయితే రిజర్వ్‌డ్ కేటగిరీకి చెందిన అభ్యర్థులు ఉత్తీర్ణత శాతంలో సడలింపు పొందుతారు. దివ్యాంగులకు 40 శాతం మార్కులు, అన్ రిజర్వ్‌డ్ కేటగిరీ దివ్యాంగులకు 45 శాతం మార్కులు ఉండాలి. మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ (MCC) 15 శాతం ఆల్ ఇండియా కోటా సీట్లు డీమ్డ్ యూనివర్సిటీలు, సెంట్రల్ యూనివర్శిటీలు, ESIC, AFMC, BHU, AMU సీట్లకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు.

**కౌన్సెలింగ్‌కు కాళోజీ వర్సిటీ ఏర్పాట్లు..**

మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ ప్రకటనతో కన్వీనర్ కోటా ఎంబీబీఎస్ సీట్ల భర్తీకి వరంగల్‌లోని కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్రస్థాయి ర్యాంకుల ఆధారంగా.. కౌన్సెలింగ్ తేదీలను వర్సిటీ ఖరారు చేయనుంది. ఈమేరకు రాష్ట్రంలో కన్వీనర్ కోటా సీట్ల భర్తీకి మొదటి విడత కౌన్సెలింగ్ ప్రక్రియకు నోటిఫికేషన్ జారీ చేసి, రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టనుంది. ధ్రువపత్రాల పరిశీలన అనంతరం విద్యార్థులకు సీట్లను కేటాయించనున్నారు. తెలంగాణలో మొత్తం 26 ప్రభుత్వ వైద్య కళాశాలలు, 30 ప్రైవేటు వైద్య కళాశాలలు ఉన్నాయి. వీటిలో మొత్తం 8,490 సీట్లు ఉన్నాయి. వీటిలో 26 ప్రభుత్వ వైద్య కళాశాలల్లోని ఎంబీబీఎస్ సీట్లలో 15 శాతం జాతీయ కోటాలో భర్తీ చేయనున్నారు. మిగిలిన సీట్లను రాష్ట్ర విద్యార్థులతో భర్తీచేస్తారు. రాష్ట్రంలో కొత్తగా మరో 8 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రతిపాదనలు ఎన్ఎంసీ అనుమతికి పరిశీలనలో ఉన్నాయి. అనుమతి వస్తే.. సీట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంటుంది.

## అప్పులపై వాడీవేడి చర్చ

విక్రమార్క తనదైన శైలిలో విమర్శలను గుప్పించారు. పదేళ్ల పాలనలో అదనపు విద్యుత్ ఉత్పత్తిని చేపట్టని భారతీయ రాష్ట్ర సమితి సర్కారు.. రాష్ట్రంపై మాత్రం అప్పులు భారాన్ని మోపిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన విద్యుత్ ఉత్పాదన తమ ఘనతగా చెప్పుకొని రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టించిందంటూ ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో విద్యుత్ ఉత్పత్తి సరఫరా మెరుగుపడినట్లు భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. సామాజిక మాధ్యమాల ద్వారా కొందరు ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి ఆరోపించారు. యాదాద్రి విద్యుత్ ప్రాజెక్టు పేరుతో ఏటా 30 వేల కోట్ల రూపాయల భారాన్ని అప్పటి భారతీయ రాష్ట్ర సమితి ప్రభుత్వంపై మోపిందన్నారు. ప్రాజెక్ట్ నుంచి ఫ్లై యాస్ తరలించేందుకు సరైన రవాణా సౌకర్యం కల్పించలేని దుస్థితి ఏర్పడిందని, దీనివల్ల అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నట్లు భట్టి ఈ సందర్భంగా సభలో వెల్లడించారు. యాదాద్రి విద్యుత్ ప్రాజెక్టుపై ఎన్జీటీ 2022లో నిషేధం విధించిందని, అప్పటి కెసిఆర్ ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోకుండానే చేతులెత్తేసిందని, దీనికి కారణం ఏమిటో చెప్పాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత ఆ ప్రాజెక్టును చక్కదిద్దేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు అప్పటి సర్కారు ప్రయత్నించిందని విమర్శించారు. ఈ రంగం అభివృద్ధికి తమ ప్రభుత్వం అధిక కేటాయింపులు చేసిందని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి గృహ జ్యోతిని అమలు చేస్తామని స్పష్టం చేశారు. బ్రాహ్మణ పరిషత్తుకు తగినన్ని నిధులు కేటాయిస్తామన్న భట్టి విక్రమార్క.. గ్రూప్1 మెయిన్స్ పరీక్షకు అర్హత నిష్పత్తిని 1:100 చేయాలన్న విజ్ఞప్తులు ప్రభుత్వం దృష్టికి వచ్చాయన్నారు. నోటిఫికేషన్ సమయంలోనే అర్హత ప్రాతిపదికను 1:50గా నిర్ణయించినందున ఎవరైనా కోర్టుకు వెళితే సమస్యలు ఎదురై పరీక్ష ఆలస్యమవుతుందన్న ఉద్దేశంతోనే తాము నిర్ణయం తీసుకోలేకపోతున్నామని భట్టి పేర్కొన్నారు. అయినప్పటికీ నిరుద్యోగులు నుంచి వస్తున్న విజ్ఞప్తులను పరిశీలించి దానిపై ఎలా ముందుకెళ్లాలి అన్నదానిపై నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్టు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తొలి 10 ఏళ్లలో ప్రభుత్వాన్ని నడిపి రాష్ట్రాన్ని అప్పుల మయంగా చేసిన భారతీయ రాష్ట్ర సమితి నేతలకు మాట్లాడే హక్కు లేదని బట్టి విక్రమార్క విమర్శించారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని అభినందించాల్సిన అవసరం ఉందని, కానీ బీఆర్ఎస్ నేతలు ఆ దిశగా ఆలోచన చేయడం లేదంటూ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఆర్థికంగా మెరుగైన స్థితిలో ఉండాల్సిన తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత బీఆర్ఎస్ కే దక్కుతుందని విమర్శించారు.

## గుడుంబా పోయో.. గంజాయి వచ్చే

ధూల్‌పేట్ పేరుతో స్పెషల్ ఆపరేషన్ చేపట్టారు. గతంలో గంజాయి స్మగ్లింగ్ చేసి పట్టుబడ్డవారితోపాటు.. పెడ్లర్స్, కన్స్యూమర్స్‌పై ఫోకస్ పెట్టి.. ఇంటింటికీ, గల్లీగల్లీ తిరుగుతూ తనిఖీలు చేస్తున్నారు. దాంతో.. ధూల్‌పేట్ కేంద్రంగా చేపట్టిన మెరుపు దాడుల్లో కిలోల కొద్దీ గంజాయి పట్టుబడుతోంది.ఇక... ఆగస్టు 31లోపు ధూల్‌పేట్‌ను గంజాయి రహిత ప్రాంతంగా మారుస్తామన్నారు తెలంగాణ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి. ధూల్‌పేట్‌తోపాటు.. హైదరాబాద్ సిటీలోని అన్ని ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తామని చెప్పారు.మరోవైపు.. ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి రవాణా అవుతుండడంతో దాన్ని అరికట్టేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టారు పోలీసులు. ఏపీ, ఒడిశా, కర్నాటక, మహారాష్ట్ర నుంచి రాకపోకలు సాగించే రైళ్లలోనూ తనిఖీలు ముమ్మరం చేశారు. తాజాగా.. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో దాడులు చేసిన పోలీసులు.. గంజాయి స్మగ్లింగ్‌లో కీలక నిందితుడైన రాహుల్‌సింగ్‌ను అరెస్ట్ చేశారు. మొత్తంగా.. మెరుపు దాడులతో హైదరాబాద్‌లో గంజాయి స్మగ్లర్స్‌కు వణుకుపుట్టిస్తున్నారు పోలీసులు.

# రంగారెడ్డి ఎంఈఓ డీఈవో మీరేం చేస్తున్నారు!?

- అడ్డగోలుగా ప్రవేటు పాఠశాలలు నడిపే దందాకు వత్తాసు పలకడమేనా!?
- స్టేట్ సిలబస్ అడ్మిషన్స్ తో సీబీఎస్సీ అడ్మిషన్ల ఫీజులు వసూళ్ల?
- రాష్ట్ర ప్రభుత్వం ఏడవ తరగతి వరకే అనుమతిని ఇచ్చేస్తే ఎలాంటి అనుమతులు లేకుండా పదవ తరగతి అడ్మిషన్లకు ద్వారాలు తెరుస్తారా?
- భయం భక్తి గౌరవం బాధ్యత లేని లక్ష్య స్కూల్ యొక్క ఆంతర్యం ఏమిటి?
- మీడియా కథనాలతో విద్యార్థులు వాళ్ళ తల్లిదండ్రులు అయోమయంలో పడుతున్న పట్టించుకునే నాధుడే లేడు?
- ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా విధానాలపై ఎన్నో ఆశలు పెట్టుకొని డబ్బులు ఖర్చు పెట్టి నడిపిస్తుంటే ప్రైవేటు పాఠశాలలు పట్టించుకోరా?
- రంగారెడ్డి జిల్లాలో హయత్ నగర్ లో గల లక్ష్య స్కూల్ విద్య పేరుతో లక్షల రూపాయల వసూళ్ల దందా?




**సిబిఎస్ సి సిలబస్ అంటూ కోట్ల రూపాయలు వసూలు చేస్తున్న రంగారెడ్డి జిల్లాలో విద్యా మొద్దు నిద్రపోతున్నారా? రంగారెడ్డి జిల్లాలో సామానగర్ శారద నగర్ లోని ఓ ప్రైవేటు పాఠశాల అవినీతి బాగోతం ఇది. సామా నగర్ శారద నగర్ లో గల లక్ష్య స్కూలు కాసులు దండుకునే విధంగానే ఎలాంటి అనుమతులు లేకుండా ఉన్నాయని చెబుతూ తెలంగాణ రాష్ట్రంలో తామే మొదటగా స్కూలును ఏర్పాటు చేశాము అని చెబుతున్న రీతిగా ఎలాంటి ప్రభుత్వం అనుమతులు లేకుండా బోధన అనుమతులు లేకుండా ఏకంగా 2024, 2025 సంవత్సరానికి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తోంది. ప్రైవేటు పాఠశాలల పనితీరుపై రంగారెడ్డి జిల్లాలో ప్రకంపనలు లేపుతున్న లక్ష్య స్కూల్ పై 'జయభేరి' కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ ప్రత్యేక కథనం..**

జయభేరి, హైదరాబాద్ :

**రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి వివరణ**

హయత్ నగర్ మండల కేంద్రంలోని సమన్ నగర్ లో ఉన్న లక్ష్య స్కూల్ కు స్టేట్ గవర్నమెంట్ అనుమతి ఉన్నది అది కూడా ఏడవ తరగతి వరకే అన్ని స్పష్టం చేశారు..... అనుమతులు ఒకలాగా ప్రచారం మరోలాగా అనుమతులకు మించి తరగతులకు అడ్మిషన్ లు ఇలా అడ్డదారి వ్యవహారంలో కేవలం కాసుల కక్కుర్తి పడి విద్యాశాఖ నుంచి అనుమతులు లేకుండా అడ్మిషన్స్ చేసుకుంటూ లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్న స్కూల్ పై నేడు ప్రత్యేక కథనం....

లక్ష్య స్కూల్ ఇది పేరుకు మాత్రమే కానీ దీని వెనకాల జరిగే తతంకమంతా విత్అౌట్ పర్మిషన్లతో ఏడ పెడ ఫీజులతో లక్షల్లో దండుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి పెడుతున్న వైనం ఇప్పుడు అక్షరాల భాగ్యనగరంలోనే కనిపిస్తోంది. ఎలాంటి పర్మిషన్లు లేకుండానే లక్షల రూపాయలు అడ్మిషన్తో సొమ్ము చేసుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ ఒక రకంగా చెప్పాలంటే ప్రైవేటు విద్యా దండ చేస్తున్న లక్ష్య స్కూల్ పై డిఇఓ ఎంఈఓ తలా ఒక మాట మాట్లాడుతుండడం ఎటు పొంతన లేకపోవడం, సర్వత్ర ఇప్పుడు విమర్శలకు దారితీస్తుంది. గత కొంతకాలంగా లక్ష స్కూలుపై అనేక కథనాలతో మీడియా కథనాలు వెలువడుతున్న వెంట్రుక మందం కూడా భయపడకుండా లక్ష్యా స్కూల్ వ్యవహారం పూర్తిగా అక్రమార్కులకు అడ్డాగా మారిపోయే విధంగా విద్యాశాఖకే మచ్చ తెచ్చే రీతిగా అనుమతులకు విరుద్ధంగా నడుచుకుంటుంది. ఇదేంటని ఎన్నోసార్లు లక్ష స్కూలు ప్రతినిధులను ప్రశ్నించగా మేము అన్ని పర్మిషన్స్ తీసుకున్నాం అప్లికేషన్ ఉంది అంటూ పొంతనలేని సమాధానాలు చెబుతుండడం విడ్డూరంగా మారుతుంది. ఇక లక్ష్య స్కూల్ చైర్మన్ మాత్రం ఎవరు ఫోన్ ఎత్తడు? ఎవరికి కలవడు ఎవరేం చేసుకుంటారో చేసుకోండి? అంటూ తన పని తాను చేసుకుంటూ అధికారులను తన గుప్పిట్లో పెట్టుకుంటారు. లక్ష స్కూలుకు అనుమతులు లేకపోయినా ఏకంగా పదవ తరగతి వరకు అడ్మిషన్లను ఏర్పాటు చేస్తూ లక్షలకు లక్షల గుంజుకుంటున్నారు. వాస్తవానికి పదవ తరగతి వరకు అనుమతులు లేకపోయినా ఏదేచ్ఛగా తమ ఇష్టా రీతిగా తెలంగాణ విద్యాశాఖ వాళ్ళ సొత్తు అన్నట్టుగా ఏడ పెడ అడ్మిషన్ల పేరుతో ఫీజులు లక్షల్లో దండుకుంటున్నారు. దీనిపై ఉన్నత విద్యాశాఖ అధికారులను ప్రశ్నిస్తే పొంతనలేని సమాధానాలు ఉత్పన్నమవుతున్నాయి. అంటే ఏకంగా విద్యాశాఖ పూర్తిగా అవినీతి మయంలో కూరుకుపోయిందా అనే విధంగా అనుమానాలకు తావిస్తోంది... ఎంఈఓ ఏండి వో అధికారులు అసలు ఉన్నట్టా లేనట్టా? ఉంటే వాళ్ల అధికారం కాకి ఎత్తుకుపోయిందా? ఇలా ఎన్నో అనుమానాలు ఆయా విద్యార్థుల తల్లిదండ్రులలో ఉత్పన్నమవుతున్నాయి. ఇంతకీ 1, స్కూలుపై ఇకపైనైనా దృష్టి సారించకపోతే ఎంతోమంది నిరుపేద విద్యార్థుల ఉసురు పంచుకొని రక్తం తాగే జలగల్లా మరికొన్ని ప్రైవేటు స్కూళ్లు ఇదే వరుసలో ఏర్పాటు అయ్యే అవకాశాలు లేకపోలేదు.



కడారి శ్రీనివాస్
కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత
గాయకులు, సామాజిక ఉద్యమకారులు

# కేసీఆర్ నయా ప్లాన్




జయభేరి, హైదరాబాద్, జూలై 30:

బీఆర్ఎస్ పార్టీ కొత్త ప్రక్రియకు శ్రీకారం చుట్టనుంది. వరస ఓటములతో కుదేలయిపోయిన ఆ పార్టీ ఇక సంచలన నిర్ణయాలను తీసుకోవాలని భావిస్తుంది. లేకుంటే పార్టీ మనుగడ కష్టసాధ్యమని అగ్రనాయకత్వం గుర్తించినట్లుంది. అందుకోసమే బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ దీనిపై కసరత్తులు ప్రారంభించారని తెలిసింది. ప్రస్తుతం ఉన్న నాయకత్వాన్ని సమూలంగా మార్చాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. అప్పుడే ప్రజలు కొంత పార్టీ వైపు మొగ్గుచూపే అవకాశాలున్నాయి. కొత్త వారికి అవకాశాలు కల్పిస్తే ప్రజల్లో వ్యతిరేకత ఉండదని, దీంతో పాటు న్యూ ఫేస్ లు జనం ముందుకు తేవడం వల్ల కొంత పాజిటివ్ వే లో వెళ్లవచ్చన్న వ్యూహంలో ఉన్నారు గులాబీ బాస్. బీఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయింది. తాము ఎన్ని సంక్షేమ పథకాలను అమలు చేసినా ప్రజల్లో ఎక్కడో అసంతృప్తి, అసహనం ఫలితాల ద్వారా వెల్లడయింది. స్థానిక నాయకత్వంపై అసంతృప్తి పార్టీ పరాజయానికి ఒక కారణంగా గుర్తించారు. వారు జనంలోకి పెద్దగా వెళ్లకపోవడంతో పాటు తమ అనుచరులకే ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు ముఖ్యమైన అనుచరులు గ్రామాల్లో చేసిన వీరంగం కూడా పార్టీ ఘోర పరాజయానికి కారణంగా భావిస్తున్నారు. అందుకే పార్లమెంటు ఎన్నికల్లోనూ ఒక్క స్థానం కూడా ప్రజలు ఇవ్వకుండా పక్కన కూర్చోబెట్టారు. ఇలాంటి పరిస్థితి బీఆర్ఎస్ ఆవిర్భావం తర్వాత ఎప్పుడూ లేదుకేసీఆర్ నాయకత్వంపై ఇప్పటికీ నమ్మకం ఉన్నప్పటికీ స్థానిక నాయకత్వం వల్ల రాజకీయంగా ఇబ్బందులు తప్పవని పార్టీ నాయకత్వం భావిస్తున్నారు అందుకోసమే నియోజకవర్గాల వారీగా కొత్త నేతలను ఎంపిక చేయాలన్న నిర్ణయానికి వచ్చారు. వారికి ఇన్‌ఛార్జి బాధ్యతలను ఇప్పటి నుంచే అప్పగించాలని యోచిస్తున్నారు. ఆర్థికంగా బలమైన నేతలతో పాటు సామాజికపరంగా కూడా పేరున్న నేతలను ఇన్‌ఛార్జులను నియమించాలన్న నిర్ణయానికి వచ్చారు. ఇప్పటికే దీనికి సంబంధించిన జాబితా తయారవుతుందని తెలిసింది. పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ ఒక్కొక్క నియోజకవర్గానికి ముగ్గురు నుంచి నలుగురు పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలియవచ్చింది. Aసేవా భావం ఎక్కువగా ఉన్నవారితో పాటు ఎన్ఆర్ఐలు, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను నిర్వహించేవారిని నేతలుగా ఎంపిక చేయాలని చూస్తున్నారు. పాత నేతలపై ఉన్న పేరు ఇప్పట్లో తొలగిపోయేలా లేదని గులాబీ బాస్ కూడా తనకు అందిన నివేదికల ద్వారా తెలుసుకుని ఆయన ఈ కొత్త మార్గాన్ని ఎంచుకున్నారు. ఎక్కువ నియోజకవర్గాల్లో అంటే దాదాపు ఎనభైకి పైగా నియోజకవర్గాల్లో ఇన్‌ఛార్జులను మార్చి కొత్త వారిని నియమించేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. అంతా ఒకే అయితే జిల్లాల వారీగా పాతనేతలను పిలిపించి వారితో మాట్లాడిన తర్వాత గులాబీ బాస్ ఈ పేర్లను ఫైనల్ చేయనున్నట్లు తెలిసింది. అధికారంలోకి వచ్చిన తర్వాత పాత వారికి పదవులు ఇస్తామని చెప్పి ఒప్పించే ప్రయత్నం చేయాలన్న నిర్ణయానికి కూడా కేసీఆర్ వచ్చినట్లు తెలిసింది. మరి కేసీఆర్ నయా ప్లాన్ ఎంత మేరకు వర్క్ అవుట్ అవుతుందో చూడాలి మరి.



## ఒకే రోజు రెండు అత్యాచార ఘటనలు

### వనస్థలిపురంలో సాఫ్ట్వేర్ ఇంజనీర్ పై గ్యాంగ్ రేప్

### కదులుతున్న ట్రావెల్స్ బస్సులో మహిళ పై డ్రైవర్ అత్యాచారం..

జయభేరి, హైదరాబాద్ జూలై 30:

తెలంగాణలో ఒకే రోజు రెండు అత్యాచార ఘటనలు సంచలనం రేపుతున్నాయి. హైదరాబాద్, వనస్థలిపురంలో సాఫ్ట్వేర్ ఇంజనీర్ పై గ్యాంగ్ రేప్ జరిగింది.స్నేహితులతో కలిసి హోటల్ కు వెళ్లిన యువతిపై మద్యం మత్తులో అత్యాచారం చేసినట్లు తెలుస్తోంది. స్నేహితుడు తోపాటు మరొకరు తనపై అత్యాచారం చేశారని బాధితురాలు ఫిర్యాదు చేసింది.ఇదిలా ఉంటే.. నిర్మల్ నుంచి వయా హైదరాబాద్ మీదుగా ప్రకాశం వెళ్తున్న ట్రావెల్స్ బస్సులో మహిళపై డ్రైవర్ అత్యాచారం చేసినట్లు బాధితురాలు పోలీసులకు కంప్లైట్ చేసింది. నోట్లో గుడ్డలు కుక్కి అత్యాచారం చేశారని మహిళ ఫిర్యాదులో పేర్కొంది. మేడ్చల్ సమీపంలో బస్ ఉండగా డయల్ 100కి ఫోన్ చేసి సమాచారం ఇచ్చింది బాధితురాలు. వెంటనే అప్రమత్తమైన సిటీ పోలీసులు.. బస్ కోసం గాలింపు చర్యలు చేపట్టి.. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోకి రాగానే బస్సును చేజ్ చేసి పట్టుకున్నారు. హరికృష్ణ ట్రావెల్ బస్సుకు సంబంధించిన ఇద్దరు డ్రైవర్లని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

# త్వరలో జర్నలిస్టులకు తీపి కబురు

- జర్నలిస్టుల సంక్షేమమే టీయూడబ్ల్యూజె ధ్యేయం
- టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ

**జయభేరి, శేరిలింగంపల్లి :**



జర్నలిస్టుల సమస్యలను చిత్తశుద్ధి తో పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ ఆశభావం వ్యక్తం చేశారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మియాపూర్ హోటల్ అశోక గ్రాండ్ లో టియుడబ్ల్యుజె రాష్ట్ర నూతన కమిటీకి ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ లో రంగారెడ్డి, హైదరాబాద్,మేడ్చల్ జిల్లాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులకు శేరిలింగంపల్లి యూనియన్ జర్నలిస్టులు సత్కరించారు. రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన విరాహత్ అలీని,కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డిని,కోశాధికారి వెంకట్ రెడ్డి లను ఘనంగా సత్కరించారు. ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎండి సలీమ్ పాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో విలేకరుల సమస్యలు పరిష్కారానికి నోచుకోక అనేక ఇబ్బందుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.

దేశంలో జర్నలిస్టుల గొంతుకగా పోరాటం చేస్తున్న కె.శ్రీనివాస్ రెడ్డికి ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ పదవిని అప్పగించడం ద్వారా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం చేసిందన్నారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి సమక్షంలో మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమావేశం ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. మునుపెన్నడూ లేని విధంగా సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో విలేకరుల సమస్యలపై తరచుగా సమావేశాలు, చర్చలు జరుగుతున్నాయన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జర్నలిస్టులు ఆరోగ్య పథకాన్ని కోల్పోవడంతో, సరైన వైద్య సదుపాయాలు అందక పలువురు విలేకరులు ప్రాణాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తూ త్వరలోనే హెల్త్ కార్డులను అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి విలేఖరికి అక్రిడిటేషన్ అందాల్సిన అవసరం ఉందని, అయితే మార్కెట్లో విచ్చలవిడిగా ఎవరికి పడితేవారికి అక్రిడిటేషన్లు దొరకడం విచారకరమన్నారు. నికార్సైన జర్నలిస్టులు మార్కెట్లో అంగడి సరుకుగా మారిన అక్రిడిటేషన్లను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ మండల జిల్లా కేంద్రాలుగా పరిగణలోకి తీసుకుంటూ ఇళ్ల స్థలాలను మంజూరు చేసే విధంగా యూనియన్ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. గతంలో ఓ సంఘం ప్రభుత్వం తమ జేబులో ఉందని చెప్పుకుంటూనే జర్నలిస్టులను మోసం చేసిందని ఆరోపించారు. రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి జాతీయ కౌన్సిల్ మెంబర్ సలీం మాట్లాడుతూ జర్నలిస్టులో నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నారని, జర్నలిజం అనేది కొంతమంది వ్యక్తులకు వ్యాపార రంగంగా చూస్తున్నారని తెలిపారు. కానీ జర్నలిజంలో అనేక సంవత్సరాలు పనిచేస్తూ కుటుంబంలో అటు సొసైటీలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలుగా నేడు జర్నలిస్టులకు గుర్తింపు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నికర్సు గా పనిచేసే జర్నలిస్టు నిరంతరం అటు ప్రభుత్వ యంత్రాంగం ఇటు రాజకీయం అన్ని వర్గాల నుంచి దాడులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పోరాటంలో టీయూడబ్ల్యూజే ఎప్పుడు జర్నలిస్టు సమస్యల కోసం ముందుండి పోరాడిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర చిన్న, మధ్య తరహా న్యూస్ పేపర్స్ అండ్ మ్యాగీజీన్స్ రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ బాబా, ప్రధాన కార్యదర్శి అశోక్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, శంకర్ శిగా, బాలరాజ్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కిషన్, సత్యనారాయణ, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్ రావు, నాగవేందర్ రెడ్డి,జిల్లా జాయింట్ సెక్రటరీ శ్రీనివాసులు గౌడ్,కార్యవర్గ సభ్యులు దారుగుపల్లి సత్యనారాయణ,సీనియర్ జర్నలిస్ట్ నాయకులు కొండా విజయ్ కుమార్, తిరుపతి రెడ్డి,మాధవ రెడ్డి, ధూపం ప్రసాద్, ప్రభాకర్, రాజు, అనిల్ రెడ్డి, ప్రణయ్ ముదిరాజ్,అశోక్ యాదవ్,వరుణ్, లక్ష్మణ్ గౌడ్, డి శ్రీనివాస్,సాద నరేష్, ప్రవీణ్,గోవర్ధన్ రెడ్డి, నాగేష్,శంకర్,యాసిన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.





ఇటీవల అకస్మాత్తుగా బ్రేన్ స్ట్రోక్ కు గురై, నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన ప్రజా కవి, రచయిత, గాయకులు జయరాజ్ ను ఇవ్వాళ మోతినగర్ లోని ఆయన నివాసంలో పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ. సంపూర్ణ ఆరోగ్యంతో తొందరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, HUJ అధ్యక్షులు శిగా శంకర్ గౌడ్ లు ఉన్నారు.

**జయభేరి, హైదరాబాద్**

## ఎమ్మెల్యే చేతుల మీదుగా 20 వేల రూపాయల చెక్కు



**జయభేరి, కాప్రా :**

లయన్స్ క్లబ్ కుషాయిగూడ ఆధ్వర్యంలో 20 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేత ఏఎస్ రావు నగర్ డివిజన్ కి చెందిన నవీన్, పూజిత నేత్ర విద్యాలయ జూనియర్ కళాశాలలో చదువుతున్నారు. వారిద్దరికీ కంటి చూపు లేని కారణంగా విద్యార్థులకు కుషాయిగూడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 20 వేల రూపాయల చెక్కును ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఏఎస్ రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారికి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ కుషాయిగూడ వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, BRS పార్టీ డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ రవి శంకర్ రాజు, కార్యదర్శి MS పిల్లయి తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వం మధ్యతరగతి ప్రజలకు ద్రోహం చేసింది

- డాక్టర్ జమాన్

**జయభేరి, హైదరాబాద్, జూలై 30:**

ఇటీవలి లోక్‌సభ బడ్జెట్ సమావేశాలో బీజేపీ తీరును తప్పుపట్టారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు టీపీసీసీ కార్యదర్శి, ఎన్నారై సెల్ ఇంచార్జి డాక్టర్ ఐజాజ్ ఉజ్ జమాన్ ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. 2024 బడ్జెట్‌లో మధ్యతరగతి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. 'బిజెపి ప్రభుత్వం మధ్యతరగతి ప్రజలకు ద్రోహం చేసిందని డాక్టర్ జమాన్ మంగళవారం తన మీడియా ప్రకటనలో పేర్కొన్నారు. ఇండెక్సేషన్ వల్ల లాభాలు దూరమయ్యాయని, మధ్యతరగతి ప్రజలను వెనక్కు నెట్టిందని ఆయన అన్నారు. బీజేపీ ప్రభుత్వం ఆధునిక సైకిల్ వ్యవస్థను నిర్మించిందని.. రైతులు, విద్యార్థులు, మధ్యతరగతి, సమాజంలోని ఇతర వర్గాలు అందులో చిక్కుకుపోయాయని అన్నారు. దీర్ఘకాలిక లాభాలపై పన్ను విధించడంతో.. మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సఫాయి అప్నావో.. బిమారీ భగావో

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జయభేరి, మేడిపల్లి :**



స్వచ్ సర్వేక్షన్ 2024 “సఫాయి అప్నావో, బిమారీ భగావో” కార్యక్రమంలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్మికులకు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (UPHC) నందు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ కొల్తూరి మహేష్ కలిసి ప్రారంభించారు. వైద్య శిబిరంలో ఉచితంగా రక్త పరీక్షలు, బీ.పి, మధుమేహం, మూత్ర, థైరాయిడ్ మొదలైన అన్ని పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణి చేశారు. డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇంటి లోపల, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని వైద్యులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ....మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న సిబ్బందికి ఆరోగ్య సమస్యలు ఏర్పడకుండా వారికి అవసరమైన వైద్య పరీక్షల కోసం హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ త్రిలేశ్వర్ రావు, ఆర్వో శ్రీనివాస్ రెడ్డి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మురళి, డాక్టర్ ప్రతిభ, కుమార్, అనురాధ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నన్ను గెలిపించండి

- యూత్ కాంగ్రెస్ నాయకులు కర్ణం మధుసూదన్



**జయభేరి, గరిడేపల్లి, జులై 30 :**


హుజూర్ నగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నన్ను గెలిపించండి అని కర్ణం మహేష్ కోరారు. ఈ మేరకు ఆయన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ... గత 25 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వంలో సేవా కార్యక్రమాలు చేశానన్నారు. మా తండ్రి కర్ణం భద్రయ్య 35 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీలోనే అనేక సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. హుజూర్ నగర్ నియోజకవర్గం ప్రజలందరూ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నన్ను గెలిపిస్తే.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర నాయకత్వంతో బీసీ, ఎస్సీ, ఎస్టీల, వెనుకబడిన వర్గాల సంక్షేమానికి పాటు పడుతానన్నారు. మా నాన్న ఆశయం కోసం హుజూర్ నగర్ నియోజకవర్గం ప్రజలందరికి సేవ చేయడానికి ముందుటానని వాగ్దానం చేస్తున్నానని తెలిపారు. త్వరలో జరిగే యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటితో గెలిపిస్తారని అశిస్తున్నానారు.

## మౌలిక సదుపాయాలకు పెద్ద పీట



**జయభేరి, ఘట్కేసర్ :**

పోచారం మున్సిపల్ పరిధిలోని య0నంపేటలో సిసి రోడ్డు పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. మంగళవారం నాడు పోచారం మున్సిపల్ పరిధిలోని యమ్నంపేటలో సాధారణ నిధులు అంచనా వ్యయం దాదాపు 20 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ.. వార్డులలో మౌలిక సదుపాయాలకు పెద్ద పీట వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పశ్య వేమన్ రెడ్డి, నాయకులు నర్రి కాశయ్య, రామకృష్ణ చారి, వర్క్ ఇన్స్పెక్టర్ రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో రాజీవ్ గాంధీ విగ్రహం

- 23 అడుగుల విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ జరిగింది. స్టేడియంలో 23 అడుగుల రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుకు మంగళవారం మాజీ ఏంపి వి.హనుమంత్ రావు, రాష్ట్ర క్రీడా ప్రాధీకార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి భూమి పూజ చేశారు. ఆగస్టు 20న ప్రియాంక గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్టుగా నిర్వాహకులు తెలిపారు.





ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్, శంబుల్లా శ్రీకాంత్ గౌడ్, బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి, యూసుఫ్, సుర్వి మురళి గౌడ్, ఛేన్రెడ్డి రఘుపతి రెడ్డి, అది అవినాష్, లింగంపల్లి రామకృష్ణ, రఫీక్, గణేష్ నాయక్, కంది శ్రవణ్ రెడ్డి, ఆకారపు అరుణ్, లూకాస్, శోభనబాబు, జలీల్ పాశ, బొట్టు రాజేష్, భాస్కర్ గంగపుత్ర, గారేక సుధాకర్, సందీప్, సతీష్ గౌడ్, భాస్కర్, ధర్మేందర్ నాయక్, కోటి, బాబు, అలీమ్, అమర్, సత్యం రమేష్ నాయక్, భాను పాల్గొన్నారు.



## అయోధ్య లో సరయూ నది ఘాట్ వద్ద ప్రమాదం

- గల్లంతైన జనగామ అమ్మాయి తేజస్విని

**జయభేరి, జనగామ, జులై 30 :**

జనగామ జిల్లా కేంద్రానికి చెందిన తాళ్ళపల్లి నాగరాజు కుటుంబ సభ్యులు, ఆయన సోదరుల కుటుంబ సభ్యులు పదిహేను మంది వరకు రెండు రోజుల క్రితం అయోధ్య కు వెళ్లారు. రామ మందిరం సహా స్థానికంగా ఉండే ఆలయాలను సందర్శించి పుణ్య స్నానాల కోసం సోమవారం ఉదయం 8 గంటల సమయంలో సరయూ నది లక్ష్మణ్ ఘాట్ కు వెళ్లారు.. ఐతే భారీ వర్షాల నేపథ్యంలో పైన నుండి ఒక్కసారిగా వరద నీటిని వదలడంతో ఘాట్ పైకి వరద దూసుకు వచ్చింది. దీంతో వీరిలో ఐదుగురు నీటిలో పడిపోగా నలుగురు సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారు. ఒక బాలిక మాత్రం వరద నీటిలో కొట్టుకుపోయింది. నిన్న ఉదయం నుండి ఎంత వెతికినా బాలిక ఆచూకీ తెలియలేదు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు ఉత్త ప్రదేశ్ అధికారులతో మాట్లడినప్పటికీ పెద్దగా ఫలితం లేకుండా పోయింది. బాలిక ఆచూకీ తెలియక కన్నీరు మున్నీరవుతున్న కుటుంబ సభ్యులు ఇప్పటికీ ఘాట్ వద్దే ఉండిపోయారు. బాలిక పేరు తేజస్విని(16) జనగామ లోని abv కళాశాలలో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ చదువుతోంది.





## బూతు స్థాయిలో పార్టీ బలోపేతం చెయ్యాలి



**జయభేరి, జనగామ, జులై 30:**

జనగామ మండల కార్యవర్గ సమావేశం జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయం లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భువనగిరి పార్లమెంట్ కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్ పాల్గొనగా ఈ కార్యక్రమానికి బీజేపీ మండల అధ్యక్షులు లద్దునూరి మహేష్ యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమం లో శ్రీనివాస్ మాట్లాడుతు ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ రాష్ట్రం లో ఎనిమిది ఎంపీ స్థానాలను గెలుచుకునందుకు వారు హర్షం వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్రం లో భవిష్యత్తు బీజేపీ దే అని కార్యకర్తలు బలమైన అంకిత భావంతో పని చేయాలని కోరారు అనంతరం మహేష్ యాదవ్ గారు మాట్లాడుతు అన్ని గ్రామాలకు సంబంధించిన బూత్ అధ్యక్షులతో బూత్ స్థాయి లో పార్టీ పరిస్థితిని వారు ఆర తీశారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం ఎలా కృషి చేయలోనని వారు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం లో భాగంగా జిల్లా కార్యదర్శి మార్క ఉపేందర్ గౌడ్ నియోజకవర్గ కో కన్వీనర్ పిట్టల సత్యం మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా ఇచ్చిన మాట తప్పితే వారు బలమైన పోరాటం చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట కార్యవర్గ సభ్యులు ముక్క స్వామి, యువ మోర్చ జిల్లా అధ్యక్షులు జంగా నర్సింహా రెడ్డి, గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షులు బానోత్ రాంకోటి, మండల ప్రధాన కార్యదర్శిలు నామాల మహేందర్, బండ శ్రీనివాస్, కొర్ర రాజు నాయక్, బీజ్జ రమేష్, సోషల్ మీడియా కన్వీనర్ ఉత్కం గణేష్ గౌడ్, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామలో కార్డాన్ సర్చ్



**జయభేరి, జనగామ, జులై 30 :**

పట్టణంలోని వివర్స్ కాలనీలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఏసిపి పార్థసారథి ఆధ్వర్యంలో తెల్లవారుజామున పోలీసులు బృందాలుగా ఏర్పడి ఇంటింటిని తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 15 ద్విచక్ర వాహనాలు, అక్రమంగా తరలించేందుకు సిద్ధం చేసిన ఆరు క్వింటాళ్ల పిడిఎఫ్ బియ్యంతో పాటు ఓ ఆటోను,ఓ బెల్ట్ షాపులో ఆరు లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకోని సీజ్ చేశారు. అనంతరం ఎసిపి పార్థసారథి స్థానిక ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి మత్తు పదార్థాలు, అనుమానిత వ్యక్తుల సంచారం,సైబర్ క్రైమ్ ఫై అవగాహన కల్పించారు. ఏసిపి మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు ఎవరు కూడా బానిసలు కావద్దని, ప్రభుత్వ నిషేధిత గుట్కాలు విక్రయించొద్దని హెచ్చరించారు. సైబర్ క్రైమ్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

# బీసీ కుల, జన గణన

- స్థానిక సంస్థలలో రిజర్వేషన్ పెంపుపై రౌండ్ టేబుల్ సమావేశం

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలోని స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ కుల,జన గణన స్థానిక సంస్థలలో రిజర్వేషన్ పెంపుపై రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... బీసీలను కులాల వారిగా లెక్కించి సంఖ్యను చెప్పకుండా రాజకీయ,సామాజిక, ఆర్థిక రంగాలలో ఎదగకుండా తొక్కివేస్తున్నారని బిసిలకు చట్టసభలో రిజర్వేషన్లు లేకపోవడం ఎలక్షన్ ముందు అధికారంలోకి రావడానికి బీసీల ఓట్ల కోసం రాజకీయ పార్టీలు స్థానిక సంస్థల్లో





రిజర్వేషన్ కల్పిస్తామని,కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో కామారెడ్డి బహిరంగ సభలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తమ పార్టీ అధికారంలోకి వస్తే స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పారు. అధినాయకుడు రాహుల్ గాంధీ అనేక సందర్భాల్లో బిసిలకు అన్యాయం జరుగుతుందివారికి న్యాయం చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మేనిఫెస్టోలో 42% రిజర్వేషన్లపై సవితి తల్లి పై ప్రేమ చూపినట్టే చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇది సరైన పద్ధతి కాదు 42% రిజర్వేషన్ కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికల జరపాలని లేనట్లయితే ప్రజా కోర్టులో చూసుకుంటామని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఏకుల రాజారావు, బి ఆర్ పి అధ్యక్షులు రామావత్ లాలు నాయక్, బిజెపి నాయకులు నక్క వెంకటేష్ యాదవ్,టిడిపి నాయకులు వసుకుల కృష్ణయ్య, సిపిఐ నాయకులు జ్యోతి బస్ నేత, ఆంజనేయులు,కొండా లలిత,చొల్లేటి భాస్కరాచారి,అంకం చంద్రమౌళి నేత , పగిడిమర్రి సత్యమూర్తి నేత, గాజుల మురళి నేత, రాచమల్ల నాగయ్య ముదిరాజ్, కూరెల్ల కృష్ణ చారి, చేరిపల్లి విజయలక్ష్మి,మునిని సత్యం నేత , గౌరోజు బ్రహ్మాచారి, కూరెళ్ళ రామకృష్ణ చారి, జిల్లా రాములు, మేజర్ సంఘం నాయకులు వెంకటయ్య, పూసల సంఘం అధ్యక్షులు రఘు, వడ్డెర సంఘం అధ్యక్షులు ఇరగదిండ్ల కృష్ణ,వనం బుచ్చయ్య నేత,మునిని వీరయ్య నేత,వనం శ్రీను నేత,ఏరువా కృష్ణ నేత , కర్నాటి సత్యనారాయణ నేత తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

- కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అహంకారం నశించాలి
- నల్లగొండ జిల్లాను అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీది
- బి ఆర్ ఎస్వి రాష్ట ఉపాధ్యక్షులు వేముల రాజు

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి అహంకారం నశించాలని బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలో నిన్న అసెంబ్లీలో మాజీ మంత్రి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా దేవరకొండ మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ పిలుపుమేరకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నల్లగొండ జిల్లాను అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదణి అన్నారు. జిల్లాను ఫ్లోరైడ్ రహితగా మార్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ,జిల్లా మాజీ మంత్రి జగదీ



శ్వర్ రెడ్డిదని ఆయన గుర్తు చేశారు. గత 60 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లాకు ఏమాత్రం అభివృద్ధి చేయలేదని,కేవలం 10 సంవత్సరాల్లో టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లాను అభివృద్ధి పథంలో నడపడం జరిగిందని తెలిపారు. మోసపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఈరోజు టిఆర్ఎస్ పార్టీ నాయకుల పైన అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమని అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, యువజన విభాగం పట్టణ అధ్యక్షులు పొట్ట మదు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఖాదర్ బాబా ,సత్తార్,నల్లాగసు సత్యనారాయణ,చంద్రమౌళి( సీఎం), నజీర్, సబావత్ నరహరి,బాబా,మైబెల్లి, షేక్ జామిర్,అందుగుల సైదులు, పెద్దులు,సన్నీ వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లందు సబ్ జైలు రికార్డులు తనిఖీ

- ఇల్లందు సబ్ జైలును సందర్శించిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి

**జయభేరి, ఇల్లందు :**


ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ఇల్లందు సబ్ జైలును సందర్శించినారు. అనంతరం పలు రికార్డులు తనిఖీ చేసినారు. ఖైదీలకు మెనూ ప్రకారం సదుపాయాలు అందుతున్నాయో లేవో వారిని అడిగి తెలుసుకున్నారు. ఖైదీలు వర్షాకాలంలో వ్యాధుల బారిన పడకుండా పరిశుభ్రత పాటించాలని, ఆర్థిక స్తోమత లేని ఖైదీలకు ఫ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా న్యాయవాదిని నియమిస్తాము అని ఈ సందర్భంగా వారు తెలిపినారు. ఈ యొక్క కార్యక్రమంలో జడ్జితో పాటు సబ్ జైల్ సూపర్డెంట్ ఎన్. చంద్రశేఖర్, హెడ్ వార్డెన్ సిహెచ్. భుజరంగ రాజు, సబ్ జైల్ సిబ్బంది కె. శ్రీనివాస్, లీగల్ ఎయిడ్ న్యాయవాదులు కే. ఉమామహేశ్వరరావు, కీర్తి కార్తీక్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మహిళా కడుపులో 8 కిలోల కనితి నీ తొలగించిన వైద్యులు

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలో సోమవారం రాత్రి షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. ఓ మహిళ కడుపులో ఉన్న 8 కిలోల కణితిని సాయి వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ వైద్యులు తొలగించారు. పూర్తి వివరాలు కి వెళ్తే మాడుగుల మండలం మాన్య తండకు చెందిన కోటేశ్వరరావు భార్య పద్మ కొన్ని రోజుల నుండి కడుపులో విపరీతమైన నొప్పి వస్తుండేదని దీంతో ఆ మహిళా గతంలో స్థానిక వైద్యుడిని సంప్రదించి మందులు వేసుకునేది.అలా కొన్ని రోజులపాటు ఆ మహిళకు ఎలాంటి నొప్పి కలగలేదు. కాగా ఇటీవల ఆ మహిళకు ఆ కడుపునొప్పి మరింత ఎక్కువైంది. విపరీతమైన నరకయాతన అనుభవించింది. దీంతో వెంటనే ఆ మహిళ కుటుంబ సభ్యులు పట్టణంలోని సాయి వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ రాములు నాయక్ ని సంప్రదించారు. పరీక్షలు జరిపిన వైద్యులు ఆమె కడుపులో భారీ కణితి ఉందని గ్రహించారు. ఇక డాక్టర్ రాముల నాయక్ డాక్టర్ ఆంజనేయులు, డాక్టర్ వేణుగోపాల్ నాయక్ నేతృత్వంలో దాదాపు రెండు గంటలు శ్రమించి ఆ మహిళ కడుపులో ఉన్న ఎనిమిది కిలోల కనితిని తొలగించారు. సాయి వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ వైద్య బృందం శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించి కడుపులో నుంచి కణితిని తొలగించి ప్రాణాలు కాపాడిన వైద్య బృందానికి పద్మ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు



తెలిపారు. పద్మకు ఎలాంటి ప్రాణహాని లేదని, ప్రస్తుతం తన ఆరోగ్యం నిలకడగా ఉందని డాక్టర్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్లతోపాటు హాస్పిటల్ సిబ్బంది చంద్రకళ, మోతిలాల్, పెద్ద రాంబాబు గుప్త, చిన్న రాంబాబు నాయక్,సౌజన్య జయరాం తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో లంబాడి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా



**జయభేరి, దేవరకొండ :**

గత నాలుగు రోజులుగా దేశ రాజధాని ఢిల్లీలోనే AICC కార్యాలయం ముందు లంబాడి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో లంబాడీ సామాజిక వర్గానికి క్యాబినెట్లో తీసుకోవాలని లంబాడీ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని. డిసెంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంలో లంబాడీలు కీలక పాత్ర పోషించారని తెలియజేశారు ఈరోజు ముఖ్యంగా శ్రీమతి సోనియా గాంధీకి, రాహుల్ గాంధీ పిఎంఓ ఆఫీస్ కు మల్లికార్జున్ కార్కేకి AICC ప్రధాన కార్యదర్శి K.C. వేణుగోపాల్ ఎంపీ తెలంగాణ ఇంచార్జి శ్రీమతి దీప దేశ్ముఖి కి మా యొక్క మెమొరండం సమర్పించడం జరిగింది అని తెలియజేసినారు. ఈ కార్యక్రమం లో లంబాడ సంఘాల జేఏసీ నాయకులు కేతావత్ బాబురామ్ నాయక్, అశోక్ రాథోడ్, కొర్ర లకపతి, శివ నాయక్, వినోద్, భాస్కర్, అళోజి,అఖిల్ రాథోడ్,సరిత బాయి, తదితరులు పాల్గొన్నారు.



# మను అద్వితీయం..

- ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు నెగ్గిన ప్లేయర్‌గా ఘనత
- భారత ఒలింపిక్ చరిత్రలో సరికొత్త అధ్యాయం
- పారిస్‌లో యువ షూటర్ అరుదైన రికార్డు
- స్వతంత్ర భారతంలో తొలిఅథ్లెట్‌గా ఘనత
- వ్యక్తిగత, మిక్స్‌డ్ విభాగాల్లో కాంస్యం
- 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో కాంస్యం
- సరబ్‌జ్యోత్‌తో కలిసి కంచు మోత మోగించిన భాకర్

భారత ఒలింపిక్స్ చరిత్రలో సువర్ణాధ్యాయంగా లిఖించదగ్గ రోజు ఇది. 124 ఏండ్ల సుదీర్ఘ ప్రయాణంలో మునుపెన్నడూ కనీవినీ ఎరుగని సరికొత్త అధ్యాయం 'పారిస్'లో ఆవిష్కృతమైంది. అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ అథ్లెట్ల పోటీని తట్టుకుని ఒక ఒలింపిక్స్‌లో ఒక్క పతకం తేవడానికే నానా తంటాలు పడుతున్న దశ నుంచి భారత్.. ఒకే ఎడిషన్‌లో, అదీ ఒకే క్రీడలో ఏకంగా రెండు పతకాలు కొల్లగొట్టింది. మూడు రోజుల క్రితమే పారిస్‌లో దేశానికి పతక బోణీ చేసిన యువ షూటర్ మను భాకర్.. మంగళవారం జరిగిన పది మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ కాంస్య పతక పోరులోనూ కంచు మోత మోగించి సరికొత్త చరిత్ర సృష్టించింది. సహచర షూటర్ సరబ్‌జ్యోత్ సింగ్‌తో కలిసి దక్షిణ కొరియా ద్వయాన్ని ఓడించిన మను.. ఒకే ఎడిషన్‌లో రెండు పతకాలు సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా దిగ్గజ అథ్లెట్లకు సాధ్యం కాని అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. పతక పోరులో గురి తప్పని లక్ష్యంతో చెక్కుచెదరని ఏకాగ్రతతో స్ఫూర్తిదాయక ఆటతీరును ప్రదర్శించిన మను, సరబ్‌జ్యోత్.. దేశానికి రెండో పతకాన్ని అందించారు. విశ్వక్రీడల్లో భారత్‌కు రెండో పతకం దక్కింది. పారిస్‌లో భారత్‌కు తొలి పతకాన్ని అందించిన 22 ఏండ్ల యువ షూటర్ మను భాకర్.. మంగళవారం జరిగిన 10 మీటర్ల ఎయిర్‌పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లోనూ సరబ్‌జ్యోత్ సింగ్‌తో కలిసి కాంస్యం నెగ్గి భారత ఒలింపిక్ చరిత్రలో మునుపెన్నడూ సాధ్యం కాని, దిగ్గజ అథ్లెట్లు సైతం అందుకోలేని ఘనతను సాధించింది. కాంస్య పోరులో భారత జోడీ 16-10తో దక్షిణ కొరియా ద్వయం లీ వొనొహొ, ఒ యె జిన్‌ను ఓడించి విశ్వక్రీడా యవనికపై మరోసారి మువ్వన్నెల పతకాన్ని రెపరెపలాడించింది. ఈ ఈవెంట్ క్వాలిఫికేషన్ రౌండ్‌లో భాగంగా త్రుటిలో రజత పోరు అర్హత కోల్పోయిన మను, సరబ్‌జ్యోత్.. కాంస్య రేసులో మాత్రం గురి తప్పలేదు. మొదటి షాట్ నుంచే ఆధిక్యంలో ఉన్న భారత్.. 13 షాట్లలో పతకాన్ని ఖాయం చేసుకుంది. ఇదే ఈవెంట్‌లో సెర్బియా స్వర్ణం సాధించగా టర్కీ రజతం గెలుచుకుంది. కాంస్య పతక పోరులో మొదటగా 16 పాయింట్లు సాధించిన జట్టు విజేతగా నిలుస్తుంది. మొదటి షాట్‌తో మను 10.2 పాయింట్లు స్కోరు చేయగా సరబ్‌జ్యోత్ 8.6 మాత్రమే చేయడంతో భారత్ ఖాతాలో 18.8 పాయింట్లు వచ్చాయి. కొరియన్ ద్వయం 20.5 స్కోరు సాధించడంతో ఆ జట్టు ఖాతాలో 2 పాయింట్లు చేరాయి. కానీ రెండో షాట్ నుంచి భారత్ పుంజుకుంది. భారత షూటర్లిద్దరూ వరుసగా నాలుగు షాట్లు 20కి పైగా స్కోరు చేసి 8 పాయింట్లు కొల్లగొట్టారు. 7, 9, 10వ షాట్‌లలోనూ భారత్‌కు పాయింట్లు చేరాయి. అయితే 11, 12వ షాట్‌కు కొరియా పుంజుకున్నా 13వ షాట్‌తో మరో 2 పాయింట్లు స్కోరు చేసిన భారత్..16 పాయింట్ల లక్ష్యాన్ని పూర్తిచేసి పతకం సాధించింది. మను, సరబ్‌జ్యోత్ పతకంతో షూటింగ్‌లో భారత్ పతకాల సంఖ్య మొత్తంగా 6కు చేరింది. ఇందులో అభినవ్ బింద్రా స్వర్ణం (2008), రాజ్యవర్ధన్‌సింగ్ రాథోడ్ (2004), విజయ్ కుమార్ (2012) రజతాలు.. గగన్ నారంగ్, మను భాకర్ (రెండు కాంస్యాలు), సరబ్‌జ్యోత్ సింగ్ కాంస్య పతకాలున్నాయి. తద్వారా భారత క్రీడా చరిత్రలో హాకీ (12) తర్వాత అత్యధిక పతకాలు సాధించిన క్రీడగా షూటింగ్ నిలిచింది. భాకర్‌తో కలిసి భారత్‌కు రెండో పతకాన్ని అందించిన సరబ్‌జ్యోత్ సింగ్ మధ్యతరగతి రైతు కొడుకు. హర్యానాలోని అంబాలా జిల్లా ధీనా గ్రామానికి చెందిన జతిందర్ సింగ్, హర్దీప్ కౌర్‌లకు 2001లో జన్మించాడు. జతిందర్ సాధారణ రైతు కాగా హర్దీప్ గృహిణి. చిన్నప్పుడు ఫుట్‌బాలర్ అవుదామనుకుని కలలుగన్న సరబ్‌జ్యోత్‌కు ఆ తర్వాత వయసుతో పాటు అభిరుచులూ మారిపోయాయి. 13 ఏండ్ల వయసులో తన ఇంటికి సమీపంలో కొంతమంది పిల్లలు సమ్మర్ క్యాంప్‌లో ఎయిర్ పిస్టల్స్‌తో సాధన చేయడం చూసిన అతడు ఈ క్రీడపై మక్కువ పెంచుకున్నాడు. 2014లో తన తండ్రి దగ్గరకు వెళ్లి.. 'నాన్న నేను షూటింగ్ నేర్చుకుంటా' అనగానే అది తమ తాహతుకు మించిన వ్యవహారమని సంకోచించిన ఆ తల్లిదండ్రులు.. కుమారుడి ఆసక్తిని చూసి కాదనలేకపోయారు. చండీగఢ్‌లోని డీఏవీ కాలేజీలో అభిషేక్ రాణా మార్గనిర్దేశనంలో మెలకువలు నేర్చుకున్న సరబ్‌జ్యోత్ జిల్లా, రాష్ట్ర స్థాయిలలో పతకాల పంట పండించాడు. 2019లో జూనియర్ వరల్డ్ చాంపియన్, 2022 ఆసియా క్రీడల్లో స్వర్ణం గెలిచిన భారత జట్టులో సభ్యుడిగా ఉన్న అతడు.. 2023 ఏషియన్ చాంపియన్‌షిప్స్‌లో కాంస్యం నెగ్గాడు. 124 ఏండ్ల భారత ఒలింపిక్ చరిత్రలో ఇంతవరకూ ఒక్కరంటే ఒక్క అథ్లెట్ కూడా ఒకే ఎడిషన్‌లో రెండు పతకాలు నెగ్గలేదు. ఈ ఘనత సాధించిన తొలి అథ్లెట్‌గా మను నిలిచింది. గతంలో సుశీల్ కుమార్ (రెజ్లర్), పీవీ సింధు (బ్యాడ్మింటన్) రెండు పతకాలు సాధించినా ఇవి వేర్వేరు ఎడిషన్లలో వచ్చినవి. 1900లో బ్రిటీష్‌ఇండియన్ నార్మన్ ప్రిచర్డ్ అథ్లెటిక్స్‌లో రెండు పతకాలు (200 మీటర్ల స్ప్రింట్, 200 మీటర్ల హర్డిల్స్) నెగ్గినా అతడు భారతీయుడా? ఆంగ్లేయుడా? అన్న విషయంలో వివాదం సుదీర్ఘ కాలంగా సాగుతోంది. కోల్‌కతాలో పుట్టి పెరిగిన ప్రిచర్డ్‌ను అంతర్జాతీయ ఒలింపిక్ అసోసియేషన్ భారతీయుడిగానే గుర్తిస్తున్నా వరల్డ్ అథ్లెటిక్స్ (పూర్వపు ఐఏఏఎఫ్) మాత్రం అతడి పతకాలను బ్రిటన్‌కు చూపెడుతోంది. ప్రిచర్డ్ భారత్‌లో పుట్టి పెరిగినా అతడు ఆంగ్లేయుడే అని.. ఒలింపిక్స్‌లో పాల్గొనడాని కంటే ముందే అతడు లండన్ ఏఏఏ (అమెచ్యూర్ అథ్లెటిక్స్ అసోసియేషన్) తరఫున ప్రాతినిధ్యం వహించారని బ్రిటన్‌కు చెందిన ఒలింపిక్స్ చరిత్రకారుడు ఇయాన్ బుకానన్ పేర్కొన్నాడు. ఏఏఏ ప్రదర్శన ఆధారంగానే అతడు ఒలింపిక్స్‌కు అర్హత సాధించాడనే వాదనలున్నాయి.

1 షూటింగ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత్‌కు ఇదే తొలి పతకం.

6 షూటింగ్‌లో ఇప్పటి దాకా భారత్ సాధించిన పతకాల సంఖ్య.



## అధికారుల పనితీరుపై అదనపు కలెక్టర్ సంతృప్తి


- మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ను కలిసిన తుంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్
- మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులపై వివరణ

జయభేరి, జులై 30:

మేడ్చల్ జిల్లా అంతాయిపల్లిలోని జిల్లా సమీకృత కార్యాలయంలో ఇటీవల బదిలీ పై వచ్చిన అదనపు కలెక్టర్ రాధిక గుప్తను మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్ప గుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు . అనంతరం మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆమెతో చర్చించారు, ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రావణ్ పాలుగోన్నారు.

## శామీర్ పేట్ చెరువులో వ్యక్తి మృతదేహం లభ్యం

- కాప్రాకు చెందిన వ్యక్తిగా గుర్తింపు
- కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు



జయభేరి, జులై 30:

అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి చెరువులో పడి మృతి చెందారు. ఈ సంఘటన మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ పరిధిలో చోటు చేసుకుంది. శామీర్ పేట్ పరిధిలోని స్థానిక చెరువులో ఓ వ్యక్తి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కాగా మృతుడు కాప్రా కు చెందిన పున్నంపల్లి రామకృష్ణ గా పోలీసులు గుర్తించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు శామీర్ పేట్ పోలీసులు వెల్లడించారు. మృతికి గల కారణాలను తొందర్లోనే వెల్లడిస్తామని శామీర్ పేట్ సీఐ శ్రీనాథ్ తెలిపారు.

# నేరాల నియంత్రణలో పోలీసుల పాత్రపై ప్రజల్లో విశ్వాసం

- రత్నాలయంలో చోరి కేసును ఛేదించిన శామీర్ పేట్ పోలీసులు
- సీసీ పుటేజి ఆధారంగా నిందితులను గుర్తించిన పోలీసులు
- చోరి చేసిన బంగారు, వెండి ఆభరణాలు, పంచ లోహ విగ్రహాలు స్వాదీనం
- ముగ్గురు నిందితుల అరెస్టు
- నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులపై ప్రశంసల జల్లు

జయభేరి, జులై 31:




శామీర్ పేట్ మండలం అలియాబాద్ లోని రత్నాలయంలో ఇటీవల జరిగిన చోరీ కేసును శామీర్ పేట్ పోలీసులు చేదించారు. ఈ నెల 24న రత్నాలయం వెనకాల ఉన్న ఐరన్ గ్రిల్సు విరిచి అర్ధరాత్రి గర్భ గుడిలోకి ప్రవేశించిన దుండగులు ఆలయంలో విలువైన వెండి, బంగారు, పంచలోహా ఆభరణాలను చోరి చేశారు. కాగా ఈ కేసును పోలీసులు ఛాలెంజ్ గా తీసుకుని చాక చక్యంగా ఛేదించి నిందితులను పట్టుకున్నారు. ఈ చోరీ కేసుకు సంబంధించిన వివరాలను మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డి మంగళవారం శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో వెల్లడించారు. కండ్లకోయ గ్రామానికి చెందిన నీలపు నీలయ్య (24), మేడ్చల్ కు చెందిన చింతాడ శ్రీను (22) వీరు ఇద్దరు చిన్ననాటి నుంచి స్నేహితులు. వీరు చిన్నప్పటి నుంచి ఒకే పాఠశాలలో చదువుకుని చెడు వ్యసనాలకు బానిసలుగా మారి చిన్నచిన్న దొంగతనాలకు పాల్పడుతుండే వారు. వీరు దొంగిలించిన వస్తువులను ముషీరాబాద్ లోని మహ్మద్ అస్లంఅలీ (30) కి విక్రయిస్తూండేవారు. ఈ క్రమంలో రత్నాలయంలో చోరీ చేసిన బంగారు వెండి వస్తువులను అమ్మడానికి మేడ్చల్ సమీపంలోని మునీరాబాద్ నుంచి వెళ్తుండగా పోలీసులు వలపన్ని నిందితులను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రత్నాలయంలో చోరి చేసిన 13.5 కిలోల వెండిఆభరణాలు , 10 తులాల బంగారు ఆభరణాలు, 60 కిలోల పంచలోహా విగ్రహాలు, రూ.80 వేల నగదు, 4 మొబైల్ ఫోన్లు, 2 ఆక్టివో హోండాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అంతే కాక నిందితులను పోలీసులు తమదైన శైలిలో విచారించగా శామీర్ పేట్ , జినోమవ్యాలీ, మేడ్చల్, పేట్ బషీరాబాద్ లో రూ.70 లక్షల సొత్తును దొంగిలించామని నిందితులు ఒప్పుకున్నారు. వీరిపై 13 కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని మరో నిందితుడు ఫరీఫ్ పరారీలో ఉన్నాడని త్వరలో అతడిని కూడ పట్టుకుంటామని డిసిపి కోటి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పేట్ బషీరాబాద్ ఏసీపి రాములు, శామీర్ పేట్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ నర్సింహారాజు, ఎస్ఐ మునీందర్, లాలుసింగ్, హారిష్, పల్కష, మహేష్, రాజారత్నం, పెద్దయ్య, తదితరులు పాల్గొన్నారు. అయితే ఇటీవల శామీర్ పేట్ , జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల సంఖ్య పెరిగింది. పోలీసులు ఎంత అప్రమత్తంగా ఉన్నప్పటికి ఎక్కడో చోట నేరాల పరంపర కొనసాగుతూనే ఉంది. కాగా ఈ నెల 23/24 తేదిల్లో రత్నాలయంలో జరిగిన చోరి కేసును పోలీసులు సవాల్ గా స్వీకరించారు. శామీర్ పేట్ పోలీసులు , సిసిఎస్ పోలీసులు, మేడ్చల్ జోన్, సైబరాబాద్ కమిషనరేట్ లోని ఎస్. వో టి పోలీసులు, శామీర్ పేట్ సీఐ శ్రీనాథ్ ఆధ్వర్యంలో సంయుక్తంగా బృందాలుగా ఏర్పడి ఆలయంలో దొంగతనానికి పాల్పడిన నిందితులను పట్టుకోవడానికి వివిధ కెమరాల్లో నమోదైన సుమారు 400 సిసి పుటేజిలను పరిశీలించారు. పోలీస్ సాంకేతిక పరిజ్ఞానం , వైమానిక చిత్రాలు, సీసీ పుటేజి, నిఘా సేకరణ ఆధారంగా ఈ నెల 29 న శామీర్ పేట్ పోలీసులు నిందితులను మునీరాబాద్ ఓఆర్ఆర్ వద్ద పట్టుకుని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. వారం రోజుల్లో దొంగతనం కేసును చేదించిన పోలీస్ బృందాన్ని డిసిపి కోటిరెడ్డి అభినందించారు. ఇటీవల కాలంలో వరుస దొంగతనాలు మరియు ఇతర నేరాలను చేధించడంలో శామీర్ పేట పోలీసులు చాకచాక్యంగా వ్యవహరిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. అదేవిధంగా రత్నాలయం చోరి కేసును చేధించడంలో పోలీసులు కీలక పాత్ర పోషించిన నేపథ్యంలో వీరికి కూడ త్వరలో రివార్డులు ప్రకటిస్తామని డిసిప్పి కోటిరెడ్డి తెలిపారు.

## నేనలా అనలేదు బాబోయ్!

నటీనటులు ఏం మాట్లాడినా, ఏం చేసినా ప్రాధాన్యం సంతరించుకుంటాయి. అలాగే, వాళ్లు మాట్లాడింది పాజిటివ్ అయినా సరే కొన్నిసార్లు నెగెటివ్ అర్థాలు వచ్చేస్తుంటాయి. ఈ క్రమంలో వాళ్లు ఎన్నో ఇబ్బందులు పడుతుంటారు. ఇటువంటి సమస్యే ఎదుర్కొన్నానని చెప్పుకొచ్చింది నటి, మోడల్ మాళొబిక బెనర్జీ. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాళొబిక తనకు ఎదురైన చేదు అనుభవం గురించి షేర్ చేసుకుంది. టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండతో 'నీ వెనకాలే నడిచి' అనే ప్రైవేట్ సాంగ్ చేసిందామె. ఈ సందర్భంగా ఆమె చేసిన కామెంట్లు వైరల్ అయ్యాయి. 'విజయ్‌కి హిందీ అంటే పెద్దగా ఇంట్రెస్ట్ ఉండదని చెప్పాను. ఆ మాటను మీడియాలో వక్రీకరించారు. హిందీ అంటేనే తనకు గిట్టదని, ఆ భాషను అసహ్యించుకుంటాడని రాస్తున్నారు. అసలు నేను అలా అనలేదు. కానీ, ఎంతో దారుణంగా రాస్తున్నారు. ఈ రాతల కారణంగా మంచి స్నేహితుడికి దూరమయ్యాను. సరదాగా అన్న మాటలను సీరియస్‌గా రాశారు. ఆ కామెంట్లు చదివిన తర్వాత విజయ్ టచ్‌లోకి రావడం లేదు. ఆయన్ను ఇరికించాలనో, తప్పుపట్టాలనో ఆ మాటలు అనలేదు' అని వాపోయింది మాళొబిక.



# మూవీభేరి



# సొంతంగా డబ్బింగ్ చెప్పేసింది

సినిమా విడుదలకు ముందే స్టార్ స్టేటస్‌ని సొంతం చేసుకున్నది భాగ్యశ్రీ బోర్సే. ప్రస్తుతం ఈ అందాలభామ డేట్స్ కోసం నిర్మాతలు క్యూ కట్టారనేది ఫిల్మ్‌వర్గాల టాక్. రవితేజ హీరోగా హరీశ్‌శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న 'మిస్టర్ బచ్చన్' ద్వారా ఈ ముద్దుగుమ్మ కథానాయికగా పరిచయం అవుతున్న విషయం తెలిసిందే. ఆగస్ట్ 15న సినిమా విడుదల కానుంది. అందుకే మిగిలివున్న వర్క్‌ని చకచకా పూర్తి చేస్తున్నారు చిత్రబృందం. తాజాగా భాగ్యశ్రీ తన పాత్రకు తానే డబ్బింగ్ చెప్పేసుకొని తన బాధ్యతను పూర్తి చేసేసుకుంది. తన మాతృభాష తెలుగు కాకపోయినా కష్టపడి నేర్చుకొని తన పాత్రకు తానే డబ్బింగ్ చెప్పడంతో అందరూ భాగ్యశ్రీని అభినందనలతో ముంచెత్తుతున్నారు. ఆమె డెడికేషన్ని ప్రశంసిస్తున్నారు. ఇప్పటివరకూ విడుదలైన ప్రచారచిత్రాల్లో భాగ్యశ్రీ బోర్సే స్క్రీన్ ప్రెజెన్స్ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచిందని, ఎక్కడ చూసినా ఆమె ఫొటోలే వైరల్ అవుతున్నాయని, విడుదలకు ముందే టాలీవుడ్ అప్ కమింగ్ క్రేజీ హీరోయిన్ అంటూ ఆమెను కొనియాడుతున్నారని మేకర్స్ ఆనందం వ్యక్తం చేశారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే.

# ఫిలిం ఛాంబర్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్‌కు చిరంజీవి కీలక సూచన..!



తెలుగు పరిశ్రమకు చెందిన ఫిలిం ఛాంబర్, ప్రొడ్యూషర్స్ కౌన్సిల్‌కు మెగాస్టార్ చిరంజీవి కీలక సూచనలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి చొరవ తీసుకొని సినిమా అవార్డులను పునరుద్ధరిస్తూ.. పరిశ్రమలోకి ప్రభావవంతులకు ప్రజాకళాకారుడు గద్దర్ పేరిట ప్రతియేటా 'గద్దర్ అవార్డులు' ఇస్తుందని తెలంగాణ ప్రభుత్వం ఇస్తుందని ప్రకటించారన్నారు. తెలుగు పరిశ్రమ తరఫున, ఫిలిం ఛాంబర్, ప్రొడ్యూషర్స్ కౌన్సిల్ ఈ ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్లే బాధ్యత తీసుకోవాలని కోరుతున్నానంటూ మెగాస్టార్ ట్వీట్ చేశారు. గతంలో ప్రభుత్వం, ముఖ్యమంత్రి సినిమా పరిశ్రమలో నంది అవార్డుల స్థానంలో గద్దర్ పేరిట అవార్డులను ఇవ్వనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ విషయంపై తాజాగా సీఎం స్పందించారు. రవీంద్రభారతిలో డాక్టర్ సినారె 93వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న సీఎం.. గద్దర్ పేరిట అవార్డులు ఇస్తామని ప్రకటించినా చిత్ర పరిశ్రమ తమని స్పందించలేదని పేర్కొన్నారు. గతంలో ఇదే వేదిక నుంచి గద్దర్ పేరిట అవార్డులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించినా సినీ రంగ ప్రముఖులు తమను సంప్రదించలేదన్నారు. నంది అవార్డుల స్థాయిలో ఆయా కార్యక్రమాలను చేపడుతామని.. ఇప్పటికైనా సినీ ప్రముఖులు ఈ ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్తే ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. ఈ క్రమంలోనే చిరంజీవి ఎక్స్ వేదికగా స్పందించారు. మరి ఇప్పుడైనా సినీ పరిశ్రమ పెద్దలు ప్రభుత్వాన్ని కలుస్తారా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.




# స్రవంతి.. వారెవ్వా క్యా లుక్స్ హై!

రీసెంట్ గా వెరైటీ డ్రెస్సుల్లో అలరించిన ముద్దుగుమ్మ.. తాజాగా శారీలో మెరిసింది. ప్లెయిన్ గ్రే కలర్ శారీ, ఫుల్ ఎంబ్రాయిడరీ బ్లౌజ్ తో పిక్స్ దిగింది. యాంకర్ స్రవంతి చొక్కారపు.. కొద్ది రోజులుగా నెట్టింట ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తున్న విషయం తెలిసిందే. స్టార్ హీరోయిన్లకు పోటీ ఇచ్చే విధంగా సందడి చేస్తోంది. రకరకాల ఔట్ ఫిట్స్ లో ఫోటోలు దిగుతూ అట్రాక్ట్ చేస్తోంది. రీసెంట్ గా వెరైటీ డ్రెస్సుల్లో అలరించిన ముద్దుగుమ్మ.. తాజాగా శారీలో మెరిసింది. ప్లెయిన్ గ్రే కలర్ శారీ, ఫుల్ ఎంబ్రాయిడరీ బ్లౌజ్ తో పిక్స్ దిగింది.

తన గ్లోయింగ్ స్కిన్ తో మైమరపిస్తోంది. తన చూపులతో క్లీన్ బౌల్డ్ చేస్తోంది. అందరి చూపులను తనవైపు తిప్పుకుంటోంది. నవ్వుతో అనేక మంది హృదయాలను గెలుచుకుంటోంది స్రవంతి. గొడుగు వేసుకుని క్యూట్ గా పోజులిచ్చింది బ్యూటీ. సోషల్ మీడియాలో ఫుల్ ట్రెండ్ అవుతున్న స్రవంతి స్టన్నింగ్ పిక్స్ చూసిన నెటిజన్లు ఫిదా అయ్యామని చెబుతున్నారు. అమ్మడు అందాలకు ఎవరైనా ఫ్లాట్ అవ్వడం పక్కా అని అంటున్నారు. కాగా.. మోడల్ గా కెరీర్ ను స్టార్ట్ చేసిన స్రవంతి.. ఆ తర్వాత యూట్యూబ్ ఛానెల్ యాంకర్ గా మారింది. అతి తక్కువ టైమ్ లోనే యాంకర్ గా ఫుల్ పాపులర్ అయింది. పలువురు టాలీవుడ్ సెలబ్రిటీస్‌ను ఇంటర్వ్యూ చేసి మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంది. పలు టీవీ ఛానెళ్లలో వచ్చిన ప్రోగ్రామ్స్ లో సందడి చేసింది. పుష్ప టీమ్ తో చేసిన ఇంటర్వ్యూతో ఫేమస్ అయింది. ఆ క్రేజ్ తో బిగ్ బాస్ హౌస్ లో అడుగుపెట్టే ఛాన్స్ కొట్టేసింది. ఆ షోతో తెలుగు వారికి బాగా చేరువైంది.

బిగ్ బాస్ హౌస్ లో తన అందం, ఆటతీరుతో అందరినీ అలరించింది. ఆ తర్వాత హౌస్ నుంచి బయటకు వచ్చాక.. యూట్యూబ్ ఇంటర్వ్యూలు, మూవీ ప్రమోషన్స్ తో మరింత ఫేమస్ అయ్యింది. గ్లామర్ మెయింటైన్ చేయడంలో అసలు తగ్గని అమ్మడు ఫుల్ ట్రెండింగ్ లోకి వచ్చింది. గ్లామర్ డోస్ కూడా పెంచేసింది. ఇప్పుడు ఓవైపు సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్స్.. మరోవైపు ప్రముఖులతో ఇంటర్వ్యూలు చేస్తూ టాప్ యాంకర్ గా ఇండస్ట్రీలో బిజీబిజీగా గడిపేస్తోంది స్రవంతి చొక్కారపు.



# తంగం అంతరంగం హాయిగా..

'ఆర్‌ఆర్‌ఆర్' వచ్చి రెండేండ్లు నిండి మూడో ఏడు నడుస్తున్నది. ఇంకా ఎన్టీఆర్ నుంచి సినిమా రాలేదు. ఆయన అభిమానుల్ని బాధిస్తున్న విషయం ఇది. తారక్ మాత్రం ఖాళీగా లేకుండా ఇటు 'దేవర'తో అటు 'వార్'తో బిజీబిజీగా ఉన్నారు. ఎట్టకేలకు 'దేవర 1' షూటింగ్ తుదిదశకు చేరుకుంది. ఈ సినిమాతో ఫ్యాన్స్‌కి వండర్‌ఫుల్ ట్రీట్ ఇచ్చేందుకు దర్శకుడు కొరటాల శివ సిద్ధమవుతున్నారు. తాజాగా ఎన్టీఆర్, జాన్వీకపూర్‌లపై ఓ అద్భుతమైన రొమాంటిక్ సాంగ్‌ని చిత్రీకరించారు కొరటాల. ఈ పాటను త్వరలోనే మేకర్స్ విడుదల చేయనున్నారు. రామజోగయ్యశాస్త్రి ఈ పాట రాశారు. తాజాగా ఆయన తన ఎక్స్‌లో (ట్విటర్) ఈ పాట గురించి స్పందించారు. 'తంగం అంతరంగం హాయిగా ఉయ్యాలలూగుతున్నట్టుంటుంది.. ఇప్పుడే విన్నా.. అతి త్వరలో సాంగ్ వచ్చేస్తోంది.. వెయిట్ చేసినందుకు మంచి ఫలితం ఉంటుంది.' అనేది ఈ ట్వీట్ సారాంశం. మొత్తానికి ఒక్క ట్వీట్‌తో అభిమానుల్లో అంచనాలు పెంచేశారు రామజోగయ్యశాస్త్రి. ఇందులో జాన్వికపూర్ పాత్ర పేరు 'తంగం'. ఆమె పేరు మీదే ఈ పాట నడుస్తుందని శాస్త్రి క్లారిటీ ఇచ్చేశారు. తంగం అంటే తమిళంలో బంగారం అని అర్థం. ఏదేమైనా సెప్టెంబర్ చివరివారంలో సినిమా విడుదల కానుంది. ఇది హిట్ అయిన వెంటనే 'దేవర 2' షూటింగ్ మొదలవుతుంది. ఇందులో సైఫ్‌అలీఖాన్ కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com